

ఓం

# గురువాణి



12 మార్చి, 2026 సంచిక-254

## అహంకారం విడచి దైవత్వాన్ని దర్శించండి

దేవుడున్నాడని అన్ని ధార్మిక గ్రంధాలు ఎలుగెత్తి చాటుతున్నాయి. మానవుని యొక్క జీవిత లక్ష్యమేమి, ఉద్దేశ్యమేమి అంటే ఆ దైవత్వాన్ని దర్శించడమే. ఏదైతే అవ్యక్తంగా ఉందో, ఏదైతే భౌతికమైనటువంటి ఇంద్రియములకు కనపడదో, దానిని ఆ త్రినేత్రంతో, అంతర ఇంద్రియంతో, జ్ఞాన నేత్రంతో అనుభవానికి తెచ్చుకునేదే మానవుని యొక్క ముఖ్య కర్తవ్యం. అయితే మనము అహంకారంతో, గర్వంతో, అరిషడ్వర్గాలతో విర్రవీగి పోతున్నాము.

మహా విజ్ఞాని అయినటువంటి న్యూటన్ దగ్గరకి ఎవరో వెళ్లి అయ్యా మహా విజ్ఞానవంతులు మీరు, ఎన్నో విషయాలను కనుగొన్నారు మీరు, అని అంటే ఆ విజ్ఞాని న్యూటన్ అంటాడు (I AM ONLY A CHILD PICKING A FEW PEBBELS ON THE SHORE OF A GAIGANTIC OCEAN) "సత్యమనే సముద్రపు ఒడ్డున నాలుగు చిన్ని గవ్వలను ఏరుకునే బాలుణ్ణి నేను అంతే, మీరు నన్ను ఆకాశానికి ఎత్తుతున్నారు, నాకు ఏమీ తెలియదు" అని అంటాడు న్యూటన్ మహాశయుడు. అలాగే సోక్రటీస్ మహా గొప్ప తత్వశాస్త్రజ్ఞుడు, ఆయన దగ్గరకు వెళ్లి ఏమయ్యా మీరు ఎంత గొప్ప తత్వశాస్త్రజ్ఞులు కదా అని అంటే, ఆయనంటారు

Baba Anwarananda Sarvadharma Nilayam babaanwarananda.com

(I KNOW ONE THING PERFECTLY, THAT I KNOW NOTHING)

"ఒక్క విషయం మాత్రం నాకు ఖచ్చితంగా తెలుసు, చాలా బాగా తెలుసు" ఏమది అంటే "నాకేమీ తెలియదు అన్న విషయం"

ఇటువంటి మహానుభావుల మాటలను బట్టి ఏమి తెలుస్తుంది అంటే ఎంత తెలుసుకున్న జీరోనే అని. "ఇన్సాన్ సమజ్తా హై కి మైభి కుచ్ హుః, నాదాన్ సమజ్తా హై కి మైభి కుచ్ హుః , సైతాన్ భి సమజ్తా హై కి మైభి కుచ్ హుః ."పెద్దపెద్ద మహానుభావులు మాకు ఏమీ తెలియదంటే మిడిమిడి జ్ఞానంతో స్వల్ప జ్ఞానంతో మనము మిడిసి పాటు పడుతున్నాము, అహంకారంతో నిండి పోతున్నాము. అందువల్ల శిష్యభక్తాదులారా, విద్యావంతులారా అహంకారాన్ని విడిచిపెట్టి దైవత్వాన్ని, ఆ పరమాత్మను అందరూ దర్శించాలి.

ప్రతి ఒక్కరికి ఇది సాధ్యమవుతుంది, నేను అనుభవంతో చెబుతున్నాను ఈ మాట. ప్రతి ఒక్కరిలో ఆ దైవత్వం ఉంది, మీరు దర్శించగలరు, చాలెంజ్ చేసి చెబుతున్నాను. ప్రతి ఒక్కరూ కష్టపడాలి ఒక నిర్దిష్టమైన గురిని పెట్టుకోవాలి. ఒక లక్ష్యం పెట్టుకుని దాన్ని సాధించాలి. ఒక మంచి సద్గురువు అనగా ఒక గైడ్ మీకు అందరికీ దొరికితే ప్రతి ఒక్కరు, ఆ దైవత్వాన్ని సాధించగలరు. కనుక శిష్య భక్తాదులారా, నా ఆత్మీయులారా మీరందరూ కూడా ఒక సత్య సద్గురువుని ఆశ్రయించి ఆ దైవ తత్వాన్ని దర్శించడానికి ప్రయత్నం చేయగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.